

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

శుక్రవారం,17 అక్టోబర్ 2025
8 పేజీలు


### తిరుమల తరహాలో

# వాడపల్లి బ్రహ్మోత్సవాలు

- రాష్ట్రస్థాయిలో పేరుగాంచిన వాడపల్లి వెంకన్న ఆలయం
- వాడపల్లి ఆలయ అభివృద్ధికి అన్ని విధాల కృషి
- కళ్యాణం లడ్డూలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే - పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు





**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి ఆలయం రాష్ట్రం లోని ప్రముఖ దేవాలయాల చెంతన చేరడం ఎంతో గర్వకారణమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.ఆయన గురువారం బ్రహ్మోత్సవ క్రతువులో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్ల సూర్య చక్రధర్ రావు,అర్చకులు,అధికారులు ఘనస్వాగతం పలికారు. స్వామివారికిఅత్యంత ప్రీతిపాత్రమైన తిరుప్పావడ సేవలో పాల్గొన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఆదాయపరంగా భక్తులపరంగా ఆలయం రాష్ట్రంలో తలమానికంగా నిలిచిందన్నారు. వాడపల్లి దివ్య క్షేత్రం కొత్తపేట నియోజకవర్గంలో ఉండడం మనందరికీ గర్వకారణం అని, తిరుమల తరహాలోనే వాడపల్లి బ్రహ్మోత్సవాలు, వాహనసేవలు నిర్వహించడంఆనందంగా ఉందన్నారు. తిరుమలలో ప్రతిగురువారం నిర్వహించే ఈసేవ అత్యంత పుణ్యఫల ప్రదాయికమైనదిగా శాస్త్రాలు చెబుతున్నాయని, స్వామివారిని శాంతి స్వరూపంగా ఈసేవలో కొలుస్తారని అన్నారు. అనంతరం ఆయన లక్ష తులసి పూజ, ప్రధాన హోమాలు,దిగ్దేవతా బలిహరణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.దేవస్థానం నూతనంగా తీసుకువచ్చిన కళ్యాణంలడ్డూను ఎమ్మెల్యే తన చేతుల మీదుగా ఆవిష్కరించారు.రూ.100 విలువతో 450 గ్రాముల బరువుతో ఈ మహా లడ్డు నేటి నుంచి భక్తులకు అందుబాటులో ఉంటుందని, వాడపల్లి అభివృద్ధికి అన్ని విధాల కృషి

- తరువాయి 2లో..

# గజ వాహనంపై శ్రీవారు

- పోటెత్తిన భక్తజనం - వైభవంగా జరుగుతున్న బ్రహ్మోత్సవాలు
- స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే బండారు





**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్:** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఏడవ రోజు గురువారం అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. రాజాధిరాజా అలంకరణతో గజవాహనంపై స్వామివారు గ్రామ పురవీధుల్లో విహరించిభక్తులకు దర్శనమిచ్చారు. బ్రహ్మోత్సవ కార్యక్రమాలు తిలకించేందుకు తెలుగు రాష్ట్రాల నుండి వేలాది మంది భక్తులు తరలివచ్చి తిలకించి పులకించారు. మహోత్సవ క్రతువులో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.వీరికి దేవస్థానం అధికారులు అర్చకులు ఆలయమర్యాదలతో స్వాగతం పలికి తీర్థప్రసాదాలు జ్ఞాపికలు అందజేశారు. సందర్భంగా ఏర్పాటుచేసినసాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి అధికారులను అభినందించారు. పండితులు ఖండవల్లి రాజేశ్వర ప్రసాద్ ఆచార్యులు ఆధ్వర్యంలో ఉదయం విష్వక్సేన పూజ,పుణ్యా



హవచనము, అష్టకళశారా ధన,స్నపనము,లక్ష తులసి పూజ,తిరుప్పావడ సేవ ప్రధాన హోమములు, దిగ్దేవతా బలిహరణ, నీరాజన మంత్రపుష్పములు,తీర్థ ప్రసాదవితరణ,సాయంత్రం స్వస్తివచనము, ప్రధాన హోమములు, దిగ్దేవతా బలిహరణ,నీరాజన మంత్ర పుష్పములు, తీర్థ ప్రసాదవితరణ, రాత్రి రాజాధిరాజ అలంకరణలో గజ వాహన సేవ తదితర కార్యక్రమాలను కోలాటాలు, బ్యాండ్ మేళ తాళాలతో అత్యంత వైభవంగా నిర్వహించారు.

- తరువాయి 2లో..

### పన్నులు తగ్గడం

# ఈ ప్రభుత్వాలు గొప్పతనం

-సూపర్ సేవింగ్స్ అవగాహన ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి



**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** గురువారం ఉదయం స్థానిక ఆర్ట్సకళాశాల నుంచి లాలా చెరువు వరకు జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై నిర్వహించిన అవగాహన ర్యాలినీ ఎమ్మెల్యేఆదిరెడ్డి శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఏ ప్రభుత్వం అయిన పన్నులను పెంచడం తెలుసు గానీ, తగ్గించడం ఎక్కడ చూడలేదు. . పన్నులు తగ్గించాలని ధర్నాలు ఉద్యమాలు చేస్తే ఒకటి లేదా రెండు శాతం తగ్గించే సందర్భాలు మనం చూసాం.. కానీ కూటమి ప్రభుత్వం 12,18, 28 శాతం ఉన్న పన్నులను ఈ విధంగా తగ్గించడం భారత దేశ చరిత్రలో ఎప్పుడు జరగలేదన్నారు. ప్రభుత్వం రాబడి కోల్పోతున్నా, ప్రజలు ఆనందంగా

- తరువాయి 2లో..

### సర్పవరం జంక్షన్ వద్ద

# సూపర్ జీఎస్టీ..సూపర్ సేవింగ్స్

- ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే పంతం,రాజ్యసభ సభ్యులు సానా సతీష్
- సర్పవరం జంక్షన్ నుండి నాగమల్లి తోట వరకు బైక్ వ్యాన్, ఆటో ర్యాలీ




**కాకినాడ రూరల్, మేజర్‌న్యూస్ :** కాకినాడ రూరల్ మండలం సర్పవరం జంక్షన్ వద్ద రవాణా శాఖ అధికారులు ఏర్పాటు చేసిన సూపర్ జిఎస్టి - సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, రాజ్యసభ సభ్యులు సాన సతీష్ బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాల కాలంలో ఎవరు రేట్లు తగ్గించింది లేదని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి వస్తువు మీద పన్ను భారం తగ్గించి రేట్లు తగ్గించారని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. రవాణా శాఖ అధికారులు లాజిస్టిక్ రంగానికి సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీయే ప్రభుత్వంకు

- తరువాయి 2లో..

### విద్యార్థినీ విద్యార్థులలో

# సరైన అవగాహన మార్పులు

## తీసుకురావాలి

- జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** సమాజంలో మారుతున్న జీవనశైలి ప్రభావం అన్ని వయస్సులవారి పైనా తీవ్రంగా పడుతోందన్న నేపథ్యంలో ఆశ్రమ పాఠశాలలో పైలెట్ ప్రాజెక్టుగా విద్యార్థులతో విపస్యన జ్ఞాన సాధన చేపట్టి విద్యార్థినీ విద్యార్థులలో క్రమశిక్షణ, చదువుల పట్ల ఆసక్తి ఏకాగ్రత జీవితం పట్ల సరైన అవగాహన మార్పులు తీసుకురావడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వెల్లడించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు సాంఘిక, బీసీ సంక్షేమ వసతి గృహాల ప్రిన్సిపాళ్ళు, ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించి మూడు నెలలపాటు విపశ్యన జ్ఞానసాధన ఆనా పానా కార్యక్రమాల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల మానసిక స్థితి విద్య పట్ల ఆసక్తి వంటి పన్నెండు పారామీటర్లవారీగా ప్రోగ్రెస్ కార్డు రూపొందించి

- తరువాయి 2లో..

# విద్యార్థులకు గుణాత్మక విద్య అందించాలి





**– ఎమ్మెల్యే శిరీష దేవి**

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** విద్యార్థులకు గుణాత్మక విద్య అందించడంలో ఉపాధ్యాయులు క్రియాశీలకంగా వ్యవహారించాలని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి అన్నారు. రంపచోడవరం మండలం కె.ఎర్రంపాలెం, ఇర్లపల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలను గురువారం ఆమె పరిశీలించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న విద్యా ప్రమాణాలపై క్షుణ్ణముగా అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యం పాలైన విద్యార్థులు ఉన్నారా, ఉంటే వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఇప్పటి వరకూ పూర్తి అయిన సిలబస్ వివరాలు అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యారులకు అందిస్తున్న మెనూలో ఎలాంటి రాజీ పడొద్దని సూచించారు. తాజా కూరగాయలు అందించాలని, కాలం చెల్లిన పాలు, సరుకులు ఉంటే వాటిని వినియోగించవద్దని సూచించారు. ఇర్లపల్లి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేసి, ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఇర్లపల్లి ఆశ్రమపాఠశాలలో కోతుల ఇబ్బంది చాలా ఎక్కువగా ఉందని, దానికి సోలార్ కంచె ఏర్పాటు చేయాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు.

క్రీడాకారులకు అభినందనలు..క్రీడల ద్వారా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, విద్యార్థులు మంచిగా ఉపయోగించుకోవాలని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి కోరారు. గురువారం ఆమె కె.ఎర్రంపాలెం ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడాకారులకు ఉత్తమ శిక్షణ ఇవ్వాలని సూచించారు. వారికి ప్రత్యేక మెనూ అమలు చేయాలని వారికి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తనకు తెలియ జేస్తే పరిష్కారం చేస్తాన్నారు. అలాగే ఇటీవల కాలంలో ఉత్తమ ప్రతిభ కనపర్చిన అంతర జిల్లా పోటీల్లో విజేతలుగా నిలిచిన బేలెం భరణి, కారం రిషిత సాయి లక్ష్మి లను అభినందించారు. అలాగే సిహెచ్ పాప, డి.మేఘన, సిహెచ్ సబిత, సిహెచ్ తభిత, వి.లల్లీ, టి.సంధ్య చెస్, డిస్కస్ త్రోబాల్, బ్యాట్మెంటన్‌లో విజేతలుగా నిలిచిన వారికి ఆమె ప్రత్యేక అభినందనలు తెలిపారు. సూపర్ 50 ప్రోగ్రామ్ ద్వారా ఎంపిక చేసిన పాఠశాలల్లో విద్యార్థుల సామర్థ్యం పరిశీలించి మెరుగ్గా విద్యాబ్యాసం సాగిస్తే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. ఆయా పాఠశాలల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక ప్రణాళిక ప్రకారం ఉపాధ్యాయులు ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కె.ఎర్రంపాలెం ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.లక్ష్మి, ఎస్.రాజేశ్వరి, వార్డెన్లు ఎ.నాగ దుర్గదేవి, కె.రాజ్యలక్ష్మి, వ్యాయామోపాధ్యాయులు డి.సుగంధి, కె.రామాయమ్మ పాల్గొన్నారు.

# ప్రతి నెలా 3వ శనివారం 'పరిశుభ్రత దినం'



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రతి నెలా 3వ శనివారం స్వచ్ఛఆంధ్ర – స్వచ్ఛ దివాస్ "కార్యక్రమం పరిశుభ్రత దినం" పాటించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 3వ శనివారం 18 తేదీన "క్లీన్ ఎయిర్" థీమ్‌తో పౌరులకు వాయు కాలుష్యం, సంబంధిత ఆరోగ్య సమస్యలను తగ్గించడంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలోని అందరు అధికారులు, వారి విభాగ సిబ్బంది తమ తమ కార్యాలయాలలో జరిగే పరిశుభ్రత కార్యక్రమంలో తప్పకుండా పాల్గొనాలని ఆయన సూచించారు. ఈ నెల 18వ తేదీన పౌరులకు వాయు కాలుష్యం, సంబంధిత ఆరోగ్య సమస్యలను తగ్గించడం; ప్రజా రవాణాను ప్రోత్సహించడం; చెట్లు నాటడం; ఆరోగ్యకరమైన ప్రత్యామ్నా యంగా సైక్లింగ్‌ను ప్రోత్సహించడం; రూఫ్ టాప్ సోలార్ వంటి పునరుత్పాదక ఇంధన వనరులు వినియోగం; శుభ్రమైన పారిశ్రామిక పద్ధతులను అవలంబించడం; వాయు కాలుష్యంపై అవగాహన కార్యక్రమాలు; గాలి నాణ్యతలో మెరుగుదల; కాలుష్య సంబంధిత నష్టాలను తగ్గించడం, మరింత ఆక్సిజన్, ఆరోగ్యకరమైన పౌరులుగా ఉండేందుకు ఎక్కువ నడక, సైక్లింగ్ ప్రోత్సహించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని ఆయన సూచిం చారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో పాల్గొనాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి సూచించారు.

# ప్రజాభిప్రాయ సేకరణ తర్వాతే ఏఎం గ్రీన్ యాజమాన్యం పనులు ప్రారంభించాలి

**– యూరియా ఉత్పత్తి పరిశ్రమను కాపాడుకుందాం – ఆర్‌సిపిఐ**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించకుండా ఏఎం గ్రీన్ యాజమాన్యం లిక్విడ్ అమోనియా ఉత్పత్తికి సంబంధించి ప్లాంట్ ఎక్స్టెన్షన్ పనులు ప్రారంభించడం సరికాదని తక్షణమే పనులు నిలుపుదల చేసి ప్రజాభిప్రాయ సేకరణ (పబ్లిక్ హియరింగ్) నిర్వహించాలని తద్వారా తగు నిర్ణయాలు చేయాలని భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ–ఆర్‌సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రంబాల సతీష్ డిమాండ్ చేశారు. లిక్విడ్ అమోనియా ఉత్పత్తి రాష్ట్రానికి మన దేశానికి ప్రత్యక్షంగా ఉపయోగపడదని, కానీ యూరియా ఉత్పత్తి వల్ల అటు రైతులు, ఎక్కువ మందికి కార్మికులకు ఉపాధి లభిస్తుందని చెబుతూ తక్షణమే యూరియా ఉత్పత్తి ప్రారంభించాలని, రోడ్డున పడ్డ కాంట్రాక్ట్ కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఏఎమ్ గ్రీన్ పరిశ్రమ వద్ద సుమారు రెండు గంటల పాటు ఆందోళన కార్యక్రమం నిర్వహించి నిరసన తెలియజేశారు. యాజమాన్యంతో మాట్లాడడం యాజ మాన్యం పది రోజులు గడువు కోరగా కమిటీ సభ్యులు సానుకూ లంగా స్పం దిస్తూ తదుపరి కార్యాచరణ పది రోజుల అనంతరం ప్రకటిస్తామని తెలిపారు.

## గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ కూటమి ప్రభుత్వ లక్ష్యం

**– కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**





**రావులపాలెం, మేజర్ న్యూస్ :** గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు కావాల్సిన చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రాష్ట్రీయ పోషణ మాసోత్సవాల్లో భాగంగా రావులపాలెం సీఆర్సీలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంత కుమారి, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ తదితరులతో కలిసి పాల్గొన్నారు. 400 మంది గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించి, వారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మతాలకు చెందిన మహిళలకు సామూహిక సీమంతాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సిఆర్సి సభ్యులను అభినందించారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. మహిళలు సమతుల్యమైన పోషక ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. మన ఇంటి పరిసరాల్లో సేంద్రియ విధానంలో ఆకుకూరలు పండించి వినియోగించుకుంటే ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉండవని సూచించారు. కిషోర బాలికల ఆరోగ్యంపై దృష్టి సారించాలన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు సేవాభావంతో పనిచేసి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

## ప్రస్తుతం రాష్ట్రంలో నారావారి సారా ఏరులై పారుతోంది

**– డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి**



**రావులపాలెం, మేజర్‌న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం రావులపాలెం గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం వద్ద గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి, అంబేద్కర్ కోనసీమ జిల్లా పార్లమెంట్ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, రాష్ట్ర కార్యదర్శులు కర్రీ పాపారాయుడు, చింతలపాటి శ్రీనివాస రాజు, పాటి శివ కుమార్, చెల్లుబోయిన శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం మీడియా సమావేశంలో జగ్గిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నారావారి సారా ఏరులై పారుతుందని, ఆ కల్తీ మద్యం తాగి ప్రజలు ప్రాణాలు పోతున్నాయని, అలాగే ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న మహిళల మాంగల్యాలతో చంద్రబాబు నాయుడు ఆడుకుంటున్నారని ఆయన అన్నారు. అలాగే కొత్తపేట నియోజకవర్గంలో బయట గవర్నమెంట్ షాపులో 190 రూపాయలకు దొరికే మద్యం బండారు వారి బెల్ట్ షాప్‌లో 230 రూపాయల అమ్ముతున్నారని, మా నియోజకవర్గంలో యూరియా దొరకదు గానీ కల్తీ మద్యం మాత్రం పుష్కలంగా దొరుకుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ సీనియర్ రీజనల్ మేనేజర్



**పెద్దాపురం,మేజర్‌న్యూస్:** పెద్దాపురం పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ మరిడమ్మ అమ్మవారిని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ సీనియర్ రీజనల్ మేనేజర్ రవి కుమార్ గుప్తా అమ్మవారిని గురువారం దర్శించు కొనుట జరిగినది. దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్‌కే. విజయలక్ష్మి ఆదేశాల మేరకు వారికి వేద ఆశీర్వాదం, అమ్మవారి చిత్రపటం, తీర్థ ప్రసాదములు అందిం చుట జరిగినది. ఈ కార్యక్రమంలో దేవస్థానం వేద పండితులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

సూర్య www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678
అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# గోదావరి పుష్కరాల సన్నాహాలు వేగవంతం

**– ఘాట్ల పరిశీలనలో కలెక్టర్ కీర్తి చేకూరి**
**– భక్తుల సౌకర్యం, భద్రత, పారిశుద్ధ్యంపై విభాగాల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశాలు**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రానున్న గోదావరి పుష్కరాలు దృష్ట్యా, ఘాట్ల అభివృద్ధి పనులు, సౌకర్యాలు మరియు భక్తుల సురక్షత ఏర్పాట్లపై హేతుబద్ధత విధానంలో ప్రతిపాదనలు సిద్ధం చెయ్యాలనీ జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలియ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ "రాజమండ్రి మరియు కొవ్వూరు డివిజన్ పరిధిలోని పుష్కరఘాట్ల వద్ద భక్తుల సౌకర్యం, శుభ్రత, రవాణా, భద్రత అంశాలపై అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఆయా శాఖలు ప్రతిపాదించిన పనులనీ అనుసరించి ప్రతి శాఖకు బాధ్యతలను స్పష్టంగా కేటాయించిన మేరకు పుష్కరాలు ప్రారంభం కంటే ముందు ఆయా శాఖలు పనుల పూర్తిచేయాలన్నారు. గురువారం సాయంత్రం కలెక్టర్ పర్యటన నేపథ్యంలో గోష్పాదం క్షేత్రం, కృష్ణచైతన్య ఘాట్, భక్తనా జయ ఘాట్, శివాలయం ఘాట్, పిండ ప్రధానం ఘాట్, క్రిస్టియన్ బరి యల్ గ్రౌండ్ ఘాట్, హావ్‌లాక్ బ్రిడ్జ్ ఘాట్, శ్రీనివాస ఘాట్, యెరినమ్మ ఘాట్ తదితర ఘాట్లను పడవ ద్వారా పరిశీలించారు. యెరినమ్మ ఘాట్ నుండి గోష్పాదం ఘాట్ వరకు తిరుగు ప్రయాణం పడవలో నిర్వహించారు. అనంతరం "గోదావరి నీరాజనం" పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సమీక్ష నిర్వహిస్తూ రానున్న గోదావరి పుష్కరాలు దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిచ్చి ఏర్పాట్లపై సమీక్షలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. పుష్కరాల ఏర్పాట్లపై ఉన్నత స్థాయిలో రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రుల బృందం సమీక్షా సమావేశం జరగనున్న నేపథ్యంలో, జిల్లా స్థాయిలో అన్ని విభాగాలు సమన్వయంతో ముందస్తు సన్నాహాలు వేగవంతం చేసే విధానంలో క్షేత్ర స్థాయిలో పరిశీలనా చెయ్యడం జరుగుతోందని వెల్లడిం చారు. ఈ క్రమంలో కొవ్వూరు, రాజమండ్రి డివిజన్ల పరిధిలోని ప్రధాన ఘాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది అని తెలిపారు. భక్తుల సౌకర్యం, భద్రతా చర్యలు, పారిశుద్ధ్యం, రహదారి మరియు రవాణా సదుపాయాలు, తాగునీరు, విద్యుత్, వైద్య సేవ లు తదితర అంశాలపై విభాగాల వారీగా సమీక్షించి, తక్షణమే లోపాలను సరిదిద్దాలని సంబంధిత అధికారులను ఆదేశిం చారు. పేర్కొంటూ "పుష్కరాల సమయంలో రాష్ట్ర స్థాయి పర్యవేక్షణ బృందం కూడా జిల్లాలో పర్యటించే అవకాశం ఉందన్నారు. ప్రతి ఘాట్ వద్ద సదుపాయాలు సమగ్రంగా ఉండేలా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, ఘాట్ల అభివృద్ధి ప్రతిపాదనలు హేతుబద్ధంగా సిద్ధం చేయాలని, పనులను ప్రతి ష్ఠాత్మ కంగా పూర్తి చేయాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థి తులను తెలుసుకునే దిశలో, గోష్పాదం ఘాట్ నుండి కుమారదేవం సినిమా చెట్టు ఘాట్, కుమారదేవం సినిమా చెట్టు ఘాట్ నుండి గండి పోసమ్మ దేవాలయ ఘాట్ వరకు రోడ్డు మార్గంలో ఘాట్ల పరిస్థితిని కలెక్టర్ పరిశీలించారు. రూట్ మ్యాప్ ప్రకారం మొత్తం వివరాలు అధికారులు తెలియచేశారు.

– పర్యాటక శాఖ ప్రాజెక్ట్ పై సమీక్ష:కొవ్వూరు వద్ద గోదావరి ఒడ్డున పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు నిర్మాణంలో ఉన్న పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టు పురోగతిని అధికారులు కలెక్టర్ కు తెలియ చేయడం జరిగింది. 26 కాటేజీలు, బార్, రెస్టారెంట్, స్విమ్మింగ్ పూల్, కాన్ఫరెన్స్ హాల్ వంటి సౌకర్యాలతో కూడిన ఈ ప్రాజెక్టులో 60% పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులు 2027 పుష్కరాలు ప్రారంభానికి ముందే గానే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, శ్రీవత్స కన్సల్టెంట్స్ బి. కిరణ్, నాయకులు సుబ్బరాయ చౌదరి, స్వరూపనేని చిన్ని, మున్సిపల్ ఏఈ జి. సందీప్, ఇరిగేషన్ ఈఈ జి. శ్రీనివాస్, డి ఈ కే. త్రినాథ్, ఏఈ మణికంఠ, జిల్లా టూరిజం ఆఫీసర్ పి. వెంకటాచలం, ఆర్డీ సిహెచ్. పవన్ కుమార్, ఆర్ & బి ఈఈ జి. రూప్ కుమార్ స్థానిక ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# మద్యం వినియోగదారులకు అందుబాటులోకి ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్

**– ఎక్సైజ్ సీఐ జయరాం సతీష్ బాబు**



**పెరవలి, మేజర్ న్యూస్ :** ఇటీవల రాష్ట్రంలో చోటుచేసుకున్న నకిలీ మద్యం ఉదంతాలను అరికట్టే నిమిత్తం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, మద్యం వినియోగదారులకు నాణ్యమైన మద్యం అందుబాటులోకి తీసుకువచ్చిన విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా ప్రతి వినియోగదారుడు తాను కొనుగోలు చేసిన మద్యం అసలైనదో కాదో ఈ ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా తెలుసుకోవచ్చు అని నిడదవోలు సర్కిల్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జయరాంసతీష్ బాబు మేజర్ న్యూస్ కు తెలియజేశారు. అక్టోబర్ 16వ తేదీ గురువారం ఆయన మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ ముందుగా గూగుల్ ప్లేస్టోర్ నుంచి ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్‌ను డౌన్లోడ్ చేసుకొని దాని ద్వారా మద్యం సీసా పై ఉన్న క్యూ ఆర్ కోడ్ కలిగిన లేబుల్ పై స్కాన్ చేస్తే సదరు మద్యం బాటిల్ ఎక్కడ తయారైనది, తయారీ తేదీ, బ్యాచ్ నెంబర్, ఏ మద్యం డిపో నుంచి సరఫరా అయ్యింది ఏ మద్యం షాపుకి సరఫరా అయ్యింది వంటి విషయాలన్నీ తెలుసుకో వచ్చు అన్నారు. ఒకవేళ నకిలీ మద్యం అయితే "డీటెయిల్స్ నాట్ ఫౌండ్ " అని స్క్రీన్ పై కనిపిస్తుంది తద్వారా మద్యం వినియోగ దారుడు తాను కొనాగోలు చేసిన మద్యం నాణ్యమైనదో కాదో తెలుసుకో వచ్చు అన్నారు. ఈ యాప్ ద్వారా సేకరించిన సమాచారం జిల్లా అధికా రులు మరియు రాష్ట్ర అధికారుల డేటా బేస్‌కు వెళ్తుంది. ఇకపై మద్యం దుకాణాల్లో నకిలీ మద్యం ఉందనే అపోహలను, వదంతులను మద్యం వినియోగదారులు ఇక ఎంతమాత్రమూ నమ్మవలసిన అవసరం లేదు, ఈ ఏపీ ఎక్సైజ్‌సు రక్ష యాప్ ద్వారా మద్యం వినియోగదారులు తాము కొనాగోలు చేసిన మద్యం నాణ్యమైనదో కాదో స్వయంగా పరీక్షించి తెలుసుకోవచ్చునన్నారు.

# గర్భిణీలకు పౌష్టికాహారం ఎంతో శ్రేయస్కరం



**– జడ్పీటీసీ వడుగుల జ్యోతి – ఆరోగ్యకర సమాజమే కూటమి లక్ష్యం**
**– తెలుగుదేశం నాయకులు గణజాల తాతారావ్**

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారంతో పాటు ఇంటి పెరట్లో పెంచుకున్న ఆకుకూరలు తీసుకోవడం వల్ల ఎంతో శ్రేయస్కారంగా ఉంటుందని స్థానిక జడ్పిటిసి వడుగుల జ్యోతి అన్నారు. ఐసీడిఎస్ ఆధ్వర్యంలో జడ్డంగిలో జరిగిన పోషణ్ మా కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీటీసీ జ్యోతి మాట్లాడుతూ గర్భిణీలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని, హైరిస్క్ కేసులలోకి మీరు వెళ్ళకూడదని అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు గణజాల తాతారావ్ మాట్లాడుతూ ఆరోగ్య కర సమాజమే కూటమి లక్ష్యమని, అందుకే గర్భం దాల్చినప్పటినుండి ప్రసవం అయ్యి శిశువు పెరిగే వరకూ అన్ని దశల్లో అంగన్వాడీ ల ద్వారా వచ్చే పోషక పదార్థాలు, వైద్యులు సలహా మేరకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. అలానేమంచి పౌష్టికాహారం గర్భిణీ బాలింతలు తీసుకొనేలా పంపిణీ చేయడం,ఆరో గ్య పరీక్షలు నిర్వహించడం చేయడం జరుగుతుంది అన్నారు.. దాని కనుగుణంగా తల్లులు కాబోయే మీరు వారి సూచనలు తప్పక పాటించి ఆరోగ్యమైన బిడ్డలకు జన్మనిచ్చి,మీ కుటుంబమంతా ఆనందదాయ కంగా ఉండాలని కోరుకుంటున్నామని, తద్వారా ఆరోగ్య కర సమాజము ఏర్పడుతుందా న్నారు. ఐసీడీఎస్ సూపెర్వైజర్ అమ్మి రాజు మాట్లాడుతూ ఐసిడి ఎస్ ద్వారా చేపడుతున్న కార్యక్ర మాలు వివరించారు. గ్రామ మహిళా పోలీస్ వీరలక్ష్మి మాట్లాడుతూ గర్భిణీలు ప్రశాంతంగా, ఆందోళనలు లేకుండా మనస్సు ఎప్పుడూ ప్రశాంతంగా ఉంచుకోవా లన్నారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతంలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఐసీడిఎస్ సూపర్ వైజర్ బి.అమ్మిరాజు, జడ్పీటీసీ జ్యోతి, తెలుగుదేశం పార్టీ నాయకులు గణజాల తాతారావ్, వాసంశెట్టి గంగాధర్, బారంగి అనుదీప్, చెక్కా పండుబాబు, ఎలిశెట్టి అప్పన్న, జడ్డంగి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కంఠపురెడ్డి వీర బాబు,జడ్డంగి పీసా వైస్ ప్రెసిడెంట్ దబ్బా దివాకర్, హెల్త్ డిపార్ట్మెంట్ హెచ్.వి-ఎన్.లక్ష్మి,.ఎ.ఎన్.ఎమ్-డి.మంజు, మహిళా పోలీస్-కె.వీర లక్ష్మి,అంగ న్వాడి టీచర్స్ బి.కనక రత్నం, ఈ.జానకమ్మ, ముంగారి చిన్నమ్ములు, కె.చిన్నారి, బి.కుమారి, ఎమ్.ముసలమ్మ, ఆశావర్కర్లు జి.వసంతకుమారి, సి.హెచ్.అరుణకుమారి మరియు గర్భిణీలు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు ఐక్యతగా ఉండాలి



**పెద్దాపురం రూరల్,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ సర్వసభ్య సమావేశం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పెద్దాపురం నందు గురువారం మధ్యాహ్నం జరిగినది. ఈ సమావేశమునకు బి.రమాదేవి అధ్యక్షత వహించారు. ఈ సమావేశమునకు రాష్ట్ర అధ్యక్షులు సాయి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిబాబు ముఖ్య అతిథిగా పాల్గొని రాష్ట్రంలో వైద్య సిబ్బంది ఎదుర్కొంటున్న పలు సమస్యలు పరిష్కరించుకోవాలంటే ఉద్యోగులలో ఐక్యత ప్రధానంగా ఉండాలి మరియు సంఘ అభివృద్ధికి తోడ్పడాలి అని పిలుపునివ్వడం జరిగినది. తదుపరి కోనసీమ జిల్లా నాయకుడు సుబ్బారావు, కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి నాయకులు మోహన్, ప్రసన్న మరియు ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ తోకల ప్రసాద్ తోబాటు పి రవికుమార్, ఎన్. సత్యనారాయణ పాల్గొని ప్రసంగించడం అయినది. ఈ సమావేశంలో పెద్దాపురం యూనిట్ నుండి బి రమాదేవి, హెడ్ నర్స్ , బ్రాంచ్ కన్వీనర్, కో కన్వీనర్లుగా శారద, స్టాఫ్ నర్స్, మరియు కమల కుమారి, సీనియర్ ఫార్మసీ ఆఫీసర్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులచే నామినేట్ చేయబడినారు. త్వరలోనే కాకినాడ జిల్లా సమావేశం కాకినాడలో ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.

## నిబంధనల ఉల్లంఘనకు పాల్పడితే కఠిన చర్యలు

**– తహశీల్దార్ వెంకటలక్ష్మీ**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** నిబంధనలకు లోబడి బాణాసంచా విక్రయించాలని, అలాగే ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, బాణాసంచా దుకాణదారు లను తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ హెచ్చరించారు. గురువారం తహశీల్దార్ కార్యాలయంలో ఎస్సై మౌనిక, ఫైర్ అధికారి ఎం.శ్రీహరి జగన్నాథ్‌లతో కలసి బాణాసంచా దుకాణదారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ బాణాసంచా విక్రయించే ప్రతీ దుకాణదారుడు తప్పనిసరిగా తాత్కాలిక లైసెన్స్ పొందాలన్నారు. అగ్నిప్రమాదాలు సంభవిం చకుండా జాగ్రత్తలు పాటించాలని, నిర్దేశించిన ప్రదేశాలలోనే దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని ఆమె సూచించారు. అనుమతులు లేకుండా బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేయకూడదని ఆమె హెచ్చరించారు. అలాగే ప్రభుత్వ నిబంధనల ప్రకారం శాశ్వత, తాత్కాలిక బాణాసంచా దుకాణదారులు దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని ఆమె తెలిపారు. అలాగే పెద్దాపురం పట్టణంలో రెండు శాశ్వత బాణాసంచా దుకాణాలను ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా లేనందున లైసెన్సులు రద్దు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు ఖచ్చితంగా అమలు చేయడంతో పాటు తాత్కాలిక దుకాణాల వద్ద నిరంతర నిఘా ఉంచినట్లు ఆమె తెలిపారు. ఈ సమావేశంలో బాణాసంచా దుకాణదారులు పాల్గొన్నారు.

## ఉపాధి శ్రామికులకు ఇకెవైసి వందశాతం పూర్తిచేయాలి

**– ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ**



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** ఉపాధి శ్రామికుల ఇకెవైసి వందశాతం పూర్తి చేయాలని ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ తెలిపారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎపిఓ డి.సుధీర్, జె.ఇ.సతీష్‌ల ఆధ్వర్యంలో ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ సిబ్బందితో వారంతపు సమావేశం ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి శ్రామికులకు ఇకెవైసి వందశాతం త్వరితగతిన పూర్తిచేయాలని, అలాగే ప్లాంటేషన్ పనుల పురోగతిని ఆయన సమీక్షించారు. ఈ సమావేశంలో టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు,పాల్గొన్నారు.

# మా గ్రామానికి పరిహారం ఇప్పించండి

**– గుండాల గ్రామ ప్రజలు**



**ఎటపాక, మేజర్ న్యూస్ :** మా గ్రామానికి పరిహారం, పునరావాసం కల్పించాలంటూ ఎటపాక తహసీల్దార్ కారం సుబ్బారావుకు వినతి పత్రాన్ని అందజేసి గుండాల గ్రామ ప్రజలు వారి ఆవేదన వ్యక్తం చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గుండాల గ్రామ పంచాయతీ పరిధిలో గల గుండాల గ్రామంలో నివసిస్తున్న ప్రజలు గోదావరి వరదల కారణంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గురువారం ఎటపాక తహసీల్దార్ కారం సుబ్బారావు ను మర్యాద పూర్వకంగా కలిసి, గోదావరి వరదల కారణంగా పడుతున్న ఇబ్బందులను తెలియజేసారు. వర్షం కాలంలో భద్రాచలం వద్ద గోదావరి వరద నీరు 45 అడుగులు చేరుకొకనే గుండాల గ్రామం చుట్టూ నీరు చేరి ఎటు వెళ్లలేని స్థితి గుండాల గ్రామ ప్రజలది అని, 2022 సంవత్సరంలో వచ్చిన గోదావరి వరదకు సర్వం కోల్పోయమని, పశువులు, ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలు, ఇంట్లో వున్న విలువైన సామానులు ఇలా ఎన్నో గోదారి పాలు అయ్యాయి అని వారు తెలిపారు. ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం చెప్పట్టిన నాటి నుంచి వర్షం కాలం మూడు నెలలు ప్రాణం అరిచేతిలో పెట్టుకొని ఉంటున్నాము అని, వ్యవసాయం చేయడానికి వీలు ఉండటం లేదు అని, వర్షాకాలం ఎప్పుడు ముగుస్తుందో ఎదురు చూడవలసి వస్తుంది అని వారు తెలిపారు. మా గ్రామాన్ని పోలవరం ముంపు గ్రామంలో చేర్చి ఆర్ & ఆర్, పునరావాసం కల్పిస్తే తక్షణమే కాళీ చేసి వెళ్తాము అని, ఈ కష్టాలు పడలేకపోతున్నాము అని, వారి గోడును తహసీల్దార్ ముందు వెళ్ళబోసుకున్నారు. వారి ఆవేదన విన్న తహసీల్దార్ కారం సుబ్బారావు వెంటనే స్పందించి, ఇట్టి విషయానికి పై అధికారులకు తెలియజేసి మీ గ్రామానికి ఆర్ & ఆర్, పునరావాసం వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. గుండాల గ్రామ ప్రజలు ఎటపాక తహసీల్దార్‌కు కృతజ్ఞతలు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో యడ్ల చక్రవర్తి, రసాల ప్రతాప్, రాచురి చంద్రశేఖర్, యడ్ల బాలాజీ, నేర్రబోయిన సత్యనారాయణ, నరకట్ల రఘు బాబు, యడ్ల వెంకటేశ్వర్లు, రసాల శ్రీను, నాంపల్లి భాస్కర చారి, పల్లెల వెంకటేశ్వర రావు, గోడపర్తి దసరదా రామయ్య, పల్లెల శ్రీను, జెట్టి కృష్ణ, మొద్దుల సత్యనారాయణ, మొద్దుల పుల్లయ్య, రసాల అప్పయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జిఎస్టి రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి





**– జిల్లా రవాణా శాఖ అధికారి దేవుశెట్టి**

**అమలాపురం, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రవాణా శాఖ అధికారి దేవిశెట్టి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో గురువారం స్థానిక రవాణా శాఖ కార్యాలయం దగ్గరలో జిఎస్టి తగ్గింపు పై ఏర్పాటుచేసిన కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు అయి తాబత్తుల ఆనందరావు ముఖ్యఅతిథిగా పాల్గొ న్నారు. ఎన్డీఏ ప్రభుత్వం పలు వస్తువులపై భారీగా అందించిన జిఎస్టి రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కమర్షియల్ టాక్స్ అధికారిని ఎన్ని వస్తువులపై జిఎస్టి గతంలో ఎంత ఉండేది ఇప్పుడు ఎంత తగ్గింది అనేది ఒక కరపత్రం రూపంలో ముద్రించి ప్రతి ఇంటికి పంపిణీ చేయాలని ఆయన ఆదేశించారు. ఆ యొక్క కరపత్రం జీఎస్టీ గైడ్ లాగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, కమర్షియల్ టాక్స్ అధికారి జీఎస్టీ రాయితీలపై ఎన్డీఏ ప్రభుత్వం ప్రకటించిన అంశాలను వివరించారు ఈ సందర్భంగా రవాణా శాఖ ముద్రించిన బ్రోచర్లను శాసనసభ్యులు ఆవిష్కరించగా, వాటిని వాహనదారులకు, ప్రజలకు పంపిణీ చేశారు.

అనంతరం జీఎస్టీ పై రాయితీ పొందిన వాహనాల ర్యాలీని శాసనసభ్యులు ఆనందరావు జెండా ఊపి ప్రారంభించిన ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు కె.రవికుమార్, జె.సురేష్ కుమార్, ఎఎంవిఐ డి.కౌశిక్, లారీ యూనియన్ ప్రతినిధులు, ఆటో యూనియన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** గ్రామాల అనుసంధాన రహదారుల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు రంప చోడవరం ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి అన్నారు. రంపచోడవరం మండలంలో నూతనముగా మంజూరు అయిన ఫోక్స్ పేట నుండి ఊట్ల గ్రామం వరకు, అలాగే పెద్ద గెద్దాడ నుండి దబ్బవలస గ్రామానికి మంజూరు అయిన రహదారులు నిర్మాణానికి గురువారం ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మౌళిక సదుపాయాలు కల్పనలో ప్రాధాన్యత క్రమంలో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో అయితే మంజూరు అయిన రహదారులు బిల్లులు పూర్తి చేసినా చాలా చోట్ల ఆయా నిర్మాణాలు పూర్తి చేయక పోవటంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. అలాగే పంచాయతీ రాజ్ పిఐయు శాఖ ద్వారా నిర్మించబోయే ఫోక్స్ పేట నుండి ఊట్ల వరకూ రెండు కిలోమీటర్లు మేరకు రూ.77.50 లక్షలు వ్యయంతో, పెద్ద గెద్దాడ నుండి దబ్బవలస 5 కిలోమీటర్లు మేరకు రూ.172.5 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు పనులు ఎమ్మెల్యే నిధులుతో చేస్తున్నట్టు తెలిపారు. ఆయా నిర్మాణాలను త్వరితగతిన పూర్తి నాణ్యతతో సకాలంలో పనులు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశం చారు. అలాగే ఆయా



గ్రామాల్లో పలు రకాల సమస్యలు ఎమ్మెల్యే దృష్టిలో పెట్టగా వెంటనే ఆయా శాఖల అధికారులకు చరవాణిలో మాట్లాడి పరిష్కారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట మండల పార్టీ అధ్యక్షులు పెంటపాటి అనంతమోహన్, సీతపల్లి దేవ స్థానం చైర్మన్ కుంజం బాపన్న దొర, డైరెక్టర్లు సిద్దా వెంకన్న, కాళ్ళ కూరి సత్య సుందరరావు, క్లస్టర్ ఇంచార్జి కారం సింహాచలం, కారం అబ్బాయిదొర, పీసా చైర్మన్ శారపు జోగిదొర, మాజీ ఎంపీటీసీ కుంజం బాపన్న దొర మండలపార్టీ కార్యదర్శి కోసు నాగన్న దొర, బూత్ ఇంచార్జి కారం రాజగోపాల్, కారం పోతురాజు, ఉట్ల సర్పంచ్ ముర్రం లక్ష్మి, మండల ఎస్టీ విభాగం నాయకులు చిన్నాలు దొర, గ్రామకమిటీ అధ్యక్షులు అన్నిక అప్పారావు, యూనిట్ ఇంచార్జి నెరం వీరాస్వామి, మాజీ మండలపార్టీ అధ్యక్షులు అడబాల బాపిరాజు, సీతపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ పండా బాబీ, జనసేన మండల ఉపాధ్యక్షులు రాగాల సురేష్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఈరోజు స్వప్న కుమారి, ఆత్మ నిర్భల్ భారత్ ప్రతినిధి సత్యనారాయణమ్మ , శారపు పావని, అడ్డతీగల బీజేపీ మండల ప్రధానకార్యదర్శి బచ్చల రాజుబాబు, జనసేన నియోజకవర్గం పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ రాజశేఖరరెడ్డి, పాపోలు శ్రీనివాసరావు, తహసీల్దార్ బాలాజీ, పంచాయతీ రాజ్ డీఈ రమేష్, ఎఇ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ మద్యం అరికట్టేందుకు 'సురక్ష' యాప్



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కల్తీ మద్యం అరికట్ట డానికి ఎపి ఎక్సైజ్ సురక్ష యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిం దని జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఆఫీసర్ ఎం.కె.కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ప్లేస్టోర్‌కు వెళ్ళి ఎపి ఎక్సైజ్ సురక్షా యాప్ డౌన్‌లోడ్ చేసుకుని ఇన్‌స్టాల్ చేసాక రెండు ఎంపికలు వస్తాయని, ఒకటి వినియోగదారుల కోసం, మరొకటి మద్యం దుకాణాల నిర్వాహకుల కోసం అని తెలిపారు. వినియోగదారుడు ఐఎంఎల్ బాటిల్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి ప్రొడక్టును ఎంపిక చేయగానే మద్యం బాటిల్‌పై ఉన్న నెంబరు, ఎక్కడ తయారైంది? ఎక్కడినుంచి వచ్చింది? బ్రాండ్ పేరు, ధర వివరాలన్నీ స్క్రీన్‌పై డిస్ప్లే అవుతుందన్నారు. ఒకవేళ నకిలీ మద్యం అయితే డిటైల్స్ నాట్ ఫౌండ్ అని కనిపిస్తుందన్నారు. ఈ యాప్‌లోని సమాచారం జిల్లా కేంద్రంలోని అధికారులకు, రాష్ట్రస్థాయి అధికారులకు డేటాబేస్‌కు వెళుతుందని తెలిపారు. బీర్ బాటిల్స్‌కు త్వరలో స్కాన్ సౌకర్యం కల్పించబడుతుందన్నారు. ఈ విధానం వలన జిల్లాలో కల్తీ మద్యం అమ్మకాలకు అవకాశం ఉండదన్నారు.

# దివిలి కిట్స్ విద్యార్థుల ప్రతిభ

**– విద్యార్థులను అభినందించిన కళాశాల ఛైర్మన్ శ్రీనివాసరావు**



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, దివిలి కిట్స్ ఇంజనీరింగ్ విద్యార్థులు జెఎన్‌టియుకె కబడ్డీ టీమ్‌కు ఎంపికైన సందర్భంగా కళాశాల ఛైర్మన్ బేతినీడి శ్రీనివాసరావు విద్యార్థులను అభినందించారు. ఇటీవల కర్ణాటక రాష్ట్రంలో జరిగిన ఇంటర్ యూనివర్సిటీ మెన్ కబడ్డీ పోటీలలో కిట్స్ విద్యార్థులు ప్రతిభ చూపించారు. వీరిలో అభినవ్ (4వ ఇసిఇ), చక్రి (4వ సివిల్), వంశి (3వ సిఎస్ఇ), దశరథ (2వ ఇసిఇ) లు ఉన్నారు. వీరిని కళాశాల ఛైర్మన్‌తో పాటు ప్రిన్సిపల్ గిరిధర్, డైరెక్టర్ సృజన్, డీన్ ఆఫ్ అకడమిక్స్ సర్వ రామేశ్వరుడు, పిడి స్వామి, తదితరులు అభినందించినవారిలో ఉన్నారు.

# ఏలేశ్వరంలో జీఎస్టీ అవగాహన ర్యాలీ



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** జిఎస్టి 2.0 పై అవగాహన కల్పించేందుకు 17 రోజులుగా నియోజకవర్గ వ్యాప్తంగా కొనసాగుతున్న "సూపర్ జీఎస్టి – సూపర్ సేవింగ్స్" ప్రచారంలో భాగంగా గురువారం ఏలేశ్వరం పట్టణంలో ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ట్రక్కులతో ర్యాలీ నిర్వహించారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీని ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్యప్రభ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిఎస్టి 2.0 అమలుతో వాహన వినియోగదారులకు అనేక ప్రయోజనాలు కలుగుతున్నాయని, వాహన విడిభాగాలు, భీమా, వాహనాల కొనుగోలు వంటి రంగాల్లో ధరలు తగ్గడంతో ఆటోమోటివ్ రంగం మరింత అభివృద్ధి దిశగా సాగుతోందని అన్నారు.కార్లు, బస్సులు, ట్రక్కులు, ఎలక్ట్రికల్ వాహనాలు ఇతర ద్విచక్ర వాహనాల ధరలు తగ్గడంతో ప్రజలకు ప్రత్యక్ష లాభాలు చేకూరుతున్నాయని, జిఎస్టి 2.0 వలన రవాణా రంగంలో పెను మార్పులు చోటు చేసుకుంటాయని ఎమ్మెల్యే తెలిపారు. ట్రాన్స్పోర్ట్ ఖర్చులు తగ్గడం ద్వారా వినియోగదారులు, వ్యాపారులు, రైతులు సమానంగా లాభపడతారని పేర్కొన్నారు. అదే విధంగా, ఎలక్ట్రిక్ వాహనాలపై ఐదు శాతం రాయితీ ఇవ్వడంతో ఎలక్ట్రికల్ వాహనాల వినియోగం పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని అన్నారు. ర్యాలీ సందర్భంగా రవాణా శాఖ అధికారులు, స్థానిక నాయకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు. గ్రామంలో కరపత్రాలు పంచుతూ ప్రజలకు జిఎస్టి 2.0 ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.

# రైల్వే ప్రయాణికుల సౌకర్యాలకు ప్రాధాన్యత




అనపర్తి, మేజర్ న్యూస్ : అమృత్ భారత్ పథకం ద్వారా రైల్వే స్టేషన్ అభివృద్ధి, ప్రయాణికుల వసతి సౌకర్యాలు కల్పన వంటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ అసిస్టెంట్ డివిజనల్ మెటీరియల్ మేనేజర్ జే ఫణి కుమార్ అన్నారు. అనపర్తి రైల్వే స్టేషన్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను గురువారం ఏ డి ఎం ఎం ఫణి కుమార్ పరిశీలించారు. అనంతరం రైల్వే ప్రయాణికులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. సభకు అనపర్తి రైల్వే స్టేషన్ ప్రధాన పర్యవేక్షకులు సిహెచ్ బాల శేఖర్ అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకుడు కొవ్వూరి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ జన్మభూమి హాల్టు, గౌతమి డౌన్ హాల్టు, విశాఖపట్నం తిరుపతి డబల్ డెక్కర్ ఎక్స్ప్రెస్ హాల్ట్ కు అనుమతి ఇవ్వాలని , అలాగే రైల్వే గేటు మూసివేసేయడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ప్రత్యమ్నయంగా అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మించాలని కోరారు, రైల్వే ప్రయాణికుల సలహా మండలి సభ్యులు అనిల్ కుమార్ మాట్లాడుతూ రాత్రి వేళ ప్లాట్ఫారాలపై ఆగతాయిలు,మందుబాబులు హల్చల్ చేస్తున్నారని దీనివల్ల ప్రయాణికులకు ఇబ్బంది గురవుతున్నారని అధికారుల దృష్టి తీసుకెళ్లారు. రైల్వే స్టేషన్ ఆవరణంలో ఆటో స్టాండ్ కు అనుమతి కల్పించాలని ఆటో స్టాండ్ యూనియన్ ప్రతినిధులు కోరారు. విజయవాడ డివిజన్ ఏ డి ఎం ఎం ఫణి కుమార్ మాట్లాడుతూ ప్రయాణికుల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. 2047 నాటికి భారతదేశంలోని రైల్వే స్టేషన్లు అన్నిటిని అభివృద్ధి చేయాలని లక్ష్యంతో రైల్వే శాఖ చర్యలు చేపట్టిందన్నారు. ప్రయాణికుల వెయిటింగ్ హాల్, టాయిలెట్ పరిశుభ్రత, త్రాగునీరు, సీసీ కెమెరాల పరివేక్షణ, వంటి ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు. చీఫ్ కమర్షియల్ ఇన్స్పెక్టర్ కళ్యాణి, ముఖ్య బుకింగ్ సూపర్వైజర్ కే సత్యనారాయణ, వివిధ విభాగాల కు చెందిన ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

**– వల్లభనేని చందు, నలజాల శ్రీకాంత్**



ఎటపాక, మేజర్ న్యూస్ : పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తుంది అని రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు, తెలుగు యువత నాయకులు నలజాల శ్రీకాంత్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం నెల్లిపాక గ్రామంలో బోల నరసింహారావు అనే వ్యక్తికి అనారోగ్య కారణంగా హాస్పటల్ ఖర్చులు నిమిత్తం 52,248 రూపాయలను రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి విజయ భాస్కర్ కృషితో నెల్లిపాక గ్రామ కమిటీ అధ్యక్షుడు రెడ్డి రామకృష్ణ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గురువారం అందించడం జరిగింది. ఈ సందర్భంగా వల్లభనేని చందు, నలజాల శ్రీకాంత్ మాట్లాడుతూ పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుంది అని, ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని వారు అన్నారు. ఈ సందర్భంగా బోలా నరసింహారావు మాట్లాడుతూ నాకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం చేసినందుకు మా నియోజకవర్గ శాసన సభ్యులు మిరియాల శిరీష దేవి విజయభాస్కర్కి మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్న అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ జనరల్ సెక్రటరీ గొండేలా నరేష్, ఎర్ర మహేష్ బూత్ ఇంచార్జ్, ఏలూరు రవీంద్రనాథ్ ఠాగూర్, మాగంటి సాయి తదితరులు పాల్గొన్నారు.

## జిఎస్టీ తగ్గింపు ప్రయోజనాలపై అవగాహనా ర్యాలీ



రంపచోడవరం, మేజర్ న్యూస్ : రంపచోడవరం రవాణా శాఖ ఆధ్వర్యంలో "సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్" అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో రాజేష్ పాల్గొని ప్రజలకు జీఎస్టీ తగ్గింపుతో కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. అలాగే స్థానిక షోరూమ్ డీలర్లు సంయుక్తంగా మోటారు సైకిళ్లు, కార్లతో బైక్ అండ్ కార్ ర్యాలీ నిర్వహించారు. వాహనాలపై భారీగా జీఎస్టీ తగ్గడం వినియోగదారులకు అనుకూలంగా ఉందని, దీని వల్ల వాహనాల ధరలు మరింత అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు. ఈసందర్భంగా ప్రజలకు జీఎస్టీ విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో షోరూం డీలర్స్, యువత పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన శేషారావు



పెరవలి,మేజర్న్యూస్ : నిడదవోలు నియోజకవర్గానికి సంబంధించి పెరవలి మండలం, నిడదవోలు మండలం, ఉండ్రాజవరం మండలాలలో ఇటీవల వివిధ అనారోగ్యాల కారణాలతో హాస్పిటల్ బిల్లు నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు అక్టోబర్ 16వ తేదీ గురువారం మొత్తం 48 మంది లబ్ధిదారులకు రూ 34,91,000లు చెక్కులను వేలివెన్నులో తమ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ మాజీ శాసనసభ్యులు నిడదవోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు అందజేశారు. ఈ సందర్భంగా శేషారావు మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా భరోసా కల్పిస్తుందని, ప్రాణాపాయ స్థితిలో అనారోగ్య భారిన పడిన నిరుపేదలకు ఈ పథకం వరం లాంటిదని ఇప్పటి వరకు నిడదవోలు నియోజకవర్గంలో 515 మంది లబ్ధిదారులకు 3 కోట్ల 57 లక్షలు అందచేశామని బూరుగుపల్లి శేషారావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందిస్తున్న మానవతా సహాయానికి నిడదవోలు నియోజకవర్గ ప్రజానీకం తరుపున ధన్యవాదములు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు నియోజకవర్గ పెరవలి ఉండ్రాజవరం నిడదవోలు మండలాలకు చెందిన గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కొవ్వూరులో అక్టోబర్ 27న గోదావరి హారతి

**– దాస సాహిత్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించిన ఆర్డీవో**



రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : కొవ్వూరులో అక్టోబర్ 27వ తేదీన జరగనున్న గోదావరి హారతి కార్యక్రమం కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని కొవ్వూరు రెవెన్యూ డివిజనల్ అధికారి రాణి సుస్మిత తెలిపారు. గురువారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం దాస సాహిత్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో గోదావరి హారతి పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ, తిరుమల తిరుపతి దేవస్థానం దాస సాహిత్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో జరిగే గోదావరి హారతి కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. వీక్షకుల సౌకర్యార్థం సిట్టింగ్ ఏర్పాట్లు పెంచుతున్నామనీ తెలిపారు. మూడు పంట్లు ఏర్పాటు చేసి వేదికను విశాలంగా మార్చినట్లు వివరించారు. గతసారి తలెత్తిన లోపాలను పరిగణనలోకి తీసుకొని ఈసారి ప్రతిష్టాత్మకంగా, సజావుగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి ఉత్సవమూర్తులను తీసుకువచ్చి వారి సంప్రదాయం ప్రకారం గోదావరి తీరంలో హారతి కార్యక్రమం నిర్వహించ నున్నట్లు ఆమె తెలియ చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, లోకకల్యాణం కోసం ఈ హారతి కార్యక్రమం అత్యంత ఆధ్యాత్మికంగా, ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ సురపునేని చిన్న, పిల్లలమర్రి మురళీకృష్ణ, దాస సాహిత్య ప్రాజెక్ట్ కోఆర్డినేటర్లు ఎన్.వి. శివరామకృష్ణ, కలగర శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్లో కింద స్థాయి నుండి పదోన్నతులు

**– జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్**



రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్లో విధులు నిర్వహిస్తున్న కిందిస్థాయి ఉద్యోగుల నుండి పై స్థాయి వరకు పదోన్నతులు కల్పిస్తున్నట్లు అల్లూరి జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్ తెలిపారు. పంచాయతీ కార్యదర్శులుగా వివిధ గ్రేడుల్లో విధులు నిర్వహిస్తున్న వారికి దీపావళి ముందు పదోన్నతి కల్పిస్తున్నట్లు అల్లూరు జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్ తెలిపారు. ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో కమిషనర్ కృష్ణ తేజ సారధ్యంలో కసరత్తు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా డిజిటల్ అసిస్టెంట్లకు గ్రేడ్ 5, గ్రేడ్ 5 నుండి గ్రేడ్4,3, 2,1, గ్రేడ్ వన్ వన్ కు డిప్యూటీ ఎంపీడీవో పదోన్నతులు కల్పిస్తున్నట్లు డిపిఓ చంద్రశేఖర్ తెలిపారు. అక్టోబర్ చివరి నాటికి హౌస్ టాక్స్ వసూలు చేయాలి:– మండలంలోని ఈనెల చివరినాటికి ఇంటి పనులు పూర్తిగా వసూలు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. గురువారం మండలంలోనిరాజవొమ్మంగి పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, డిప్యూటీ ఎంపీడీవో తో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో హౌస్ టాక్స్, ఈఎస్ఎల్ పేమెంట్స్ ప్రభుత్వానికి కట్టాల్సిఉందన్నారు. ఐ వి ఆరెస్ కాల్స్ సిస్టం ప్రకారం 11 గ్రామపంచాయతీ లకు చెంది ఒక గ్రామ పంచాయతీలో హౌస్ టాక్స్ వసూలు లేదన్నారు. మిగతా పంచాయతీల్లో 80 శాతం పైబడి వసూలు చేయాలని గౌరవ కమిషనర్ కృష్ణ చైతన్య ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఈఎస్ఎల్ పేమెంట్స్ ప్రభుత్వానికి చెల్లించడానికి పంచాయతీ కార్యదర్శులు నిరాకరిస్తున్నారని పేమెంట్ చేయనిదే రెండవ గ్రాండ్ రిలీజ్ చేయడం జరగదని కమిషనర్ కృష్ణ తేజ తేల్చి చెప్పారన్నారు. ఈఎస్ఎల్ పేమెంట్స్ రెండు రోజుల్లో చెల్లించకపోతే అలాంటి వారిపై చర్యలు కొరకు ఎంపీడీవో నుండి జిల్లా కలెక్టర్కు నివేదిక ఇవ్వడం జరుగుతుందన్నారు.

# శృతి మించుతోన్న కూటమి సర్కార్ అరాచకాలు

- కల్తీ మద్యం కుంభకోణంపై డైవర్షన్ పాలిటిక్స్
- సాక్షిపై కేసులు పత్రికా స్వేచ్ఛపై దాడి
- గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే థామస్ వ్యాఖ్యలు హేయం
- జమ్మలమడక నాగమణి



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** దేశం మొత్తం మన రాష్ట్రం వైపు చూసేలా సంక్షేమ పాలన అందించిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు ఆ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి. గురువారం ఆమె రాష్ట్రంలో జరుగుతున్న ఆరాచక పాలనపై పత్రికా ప్రకటన విడుదల చేసారు. పరిపాలన, సంక్షేమంలో ఎవరైనా జగన్మోహన్ రెడ్డిని అనుసరించాల్సిందేనని స్పష్టం చేసారు. మద్యం అమ్మకాల్లో అనుసరి ంచిన క్యూఆర్ కోడ్ స్కానింగ్ విధానాన్ని అప్పట్లో వైసిపి ప్రభుత్వం తొలిసారిగా అమల్లోకి తీసుకువచ్చిన విషయాన్ని నాగమణి గుర్తు చేస్తూ.. నేడు కూటమి ప్రభుత్వం అదే విధానాన్ని అవలంభిస్తుందన్నారు. ఆరాచక పాలన సాగిస్తోన్న కూటమి ప్రభుత్వంపై నిజాలు నిక్కచ్చిగా ప్రచురిస్తోన్న సాక్షి దినపత్రికపై పోలీసులు వ్యవహరిస్తోన్న తీరు దుర్మార్గమన్నారు. ప్రజాకంటక పాలనను నిలదీస్తున్న సాక్షి మీడియాపై ప్రభుత్వం అణచివేత ధోరణి అవలంభిస్తూ కక్షపూరితంగా వ్యవహరిస్తు ందని మండిపడ్డారు. విజయవాడ, నెల్లూరు సాక్షి కార్యాలయాలకు వెళ్లిన పోలీసులు అలజడి సృష్టించి ఆందోళన కలిగించారని పేర్కొన్నారు. వాస్తవ పరిస్థితులను ప్రజలకు చేరవేస్తున్న సాక్షిపై జులుం ప్రదర్శిస్తూ పైశాచిక ఆనందాన్ని చంద్రబాబు ప్రభుత్వం పొందుతోందన్నారు. విశాఖపట్నంలో గూగుల్ ఏఐ సెంటర్‌ను ప్రారంభించి అదేదో సాధించినట్టు జబ్బలు చరుచుకుంటున్నారన్న నాగమణి.. అదే విశాఖ నగరంలో వైసిపి ప్రభుత్వం హయాంలో జగన్మోహన్ రెడ్డి అడుగులు పడిన విషయం గుర్తు చేసారు. విశాఖ కేంద్రంలో గతంలో గౌతం అదాని సంస్థతో జరిగిన ఒప్పందం పూర్తిగా కార్యరూపం దాల్చేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. రాష్ట్రంలో మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించడం పరిపాటిగా మారిందని నాగమణి ఆగ్రహం వ్యక్తం చేసారు. గంగాధర నెల్లూరు వైసిపీ సమన్వయకర్త కృపాలక్ష్మిపై ఎమ్మెల్యే థామస్ చేసిన వ్యాఖ్యలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. మహిళల పట్ల ఎలా ప్రవర్తించాలో మా అధినేత జగన్‌ను చూసి నేర్చుకోవాలని హితవు పలికారు. నకిలీ మద్యం కుంభకోణంలో పీకల్లోతూ కష్టాల్లో మునిగి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌కు తెరతీసి ఇటువంటి చవకబారు పనులు చేస్తోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నాగమణి ఆగ్రహం వ్యక్తం చేసారు.

# పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలకోసమే బీబీసీ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు

- బీబీసీ ఇనిస్టిట్యూట్ వ్యవస్థాపకుడు రత్నప్రసాద్




**అమలాపురం,మేజర్‌న్యూస్ :** అంబేడ్కర్ కోనసీమ ప్రాంతంలో ఉత్తమ విద్యాబోధనతోపాటు పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించేం దుకు బీబీసీ ఇనిస్టిట్యూట్ కృషిచేస్తుందని ఆ సంస్థ వ్యవస్థాపకులు సరెళ్ల రత్నప్రసాద్ అన్నారు. అమలాపురంలోని గొల్లగూడెంలో ఉన్న బీబీసీ ఇనిస్టిట్యూట్ వద్ద ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోటీ పరీక్షలకు అభ్యర్థులు శిక్షణ కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, పోటీపరీక్షల అభ్యర్థులు ఎంతో వ్యయ ప్రయాసలతో అనేక ఇబ్బందులు పడేవారని దీనిని దృష్టిలో పెట్టకునే కోనసీమప్రాంత వాసిగా కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురంలో బీబీసీ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేశానన్నారు. అందరికీ అందుబాటులో బీబీసీ ఇనిస్టిట్యూట్ రాకతో పోటీ పరీక్షల అభ్యర్థులకు ఆర్థిక భారం తగ్గడంతోపాటు అత్యున్నత స్థాయి సదుపాయాలతో సీనియర్ ఫ్యాకల్టీల ద్వారా సమగ్ర శిక్షణ కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. బీబీసీ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేసిన తరువాత కేవలం ఏడాది వ్యవధిలోపే ఇంతవరకు 11 మంది కానిస్టేబుళ్లు, ఇద్దరు బ్యాంకు పరీక్షలు, నలుగురు డీఎస్సీ అభ్యర్థులు, ఇతర పోటీ పరీక్షల్లో మరో అయిదుగురు క్వాలిఫై అయ్యి ఉద్యోగాలు సాధించారని వెల్లడించారు. తాజాగా ఇనిస్టిట్యూట్‌లో డీఎస్సీ అభ్యర్థులకోసం టెట్ బ్యాచ్ ను ప్రారంభించామని, ఈ శిక్షణ తరగతులు అక్టోబర్ 23నుంచి ప్రారంభం కానున్నట్లు రత్నప్రసాద్ వెల్లడించారు. ఈశిక్షణ ఇచ్చేందుకు అవనిగడ్డ నుంచి కె.సత్యానంద రెడ్డి, ఏ.నారాయణరావు తదితర సీనియర్ ఫ్యాకల్టీలు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. బీబీసీ ఇనిస్టిట్యూట్‌లో డిజిటల్ క్లాస్ రూమ్‌లు, రోజూవారీ టెస్ట్‌లు, సకాలంలో సిలబస్ పూర్తిచేయడంతోపాటు అభ్యశించేందుకు ఏసీ స్టడీ హాల్ సదుపాయం కూడా కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. పోటీ పరీక్షల్లో అంబేడ్కర్ కోనసీమ జిల్లా కీర్తి పతాక ఎగిరేలా బీబీసీ ఇనిస్టిట్యూట్ నిరంతరం కృషిచేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. దీనికి అందరి సహకారం అభ్యర్థిస్తున్నట్లు రత్న ప్రసాద్ ఆకాంక్షించారు.

# కబ్జా కోరల్లో వున్న ఇరిగేషన్ స్థలాలు రక్షించాలి

- జిల్లా ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షులు కరుటూరి
- బ్రాందీ షాపు అనుమతులపై కార్యదర్శిపై ఆగ్రహం




ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ : నిబంధనలకు విరుద్ధంగా ఆత్రేయపురం మండలంలో ఆక్రమణకు గురైన ఇరిగేషన్ స్థలాల పరిరక్షణకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షుడు కరుటూరి నరసింహారావు డిమాండ్ చేశారు. గురువారం లొల్ల లాకుల సమీపంలో ఇరిగేషన్ స్థలంలో ఏర్పాటు చేసిన బ్రాందీ షాపు అనుమతులు రద్దు చేయాలని కరుటూరి నరసింహారావు డిమాండ్ చేశారు. కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయానికి తరలివచ్చే భక్తులు మార్గమధ్యంలో వైన్ షాపులు ఉండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ధ్వజమెత్తారు. గురువారం ఆత్రేయపురం మండలంలోని లొల్ల లాకుల సమీపంలో ఇరిగేషన్ స్థలంలో ఏర్పటు చేసిన బ్రాందీ షాప్ వద్దకు చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. వైన్‌షాప్ ఇరిగేషన్ స్థలంలో డోర్ నెంబర్ ఏర్పాటుకు అనుమతులు ఎలా ఇచ్చారని గ్రామపంచాయతీ కార్యదర్శి శివప్రసాద్‌ని నిలదీశారు. ఇరిగేషన్ స్థలాల్లో వైన్‌షాప్ ఏర్పాటుతో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని 15 రోజుల క్రితం జిల్లా కలెక్టర్, కొత్తపేట ఆర్డిఓ, ఎంపీడీఓతో పాటు ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఇరిగేషన్ స్థలాలను ఆక్రమించి చట్టవిరుద్ధంగా వ్యాపారాలు నిర్వహిస్తున్నప్పటికి ఇరిగేషన్ అధికారులు, రెవెన్యూ అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు, ఎక్సైజ్ ట్రాన్స్కో అధికారులు నిమ్మకు నీరేతునట్లు వ్యవహరించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. వాడపల్లి వెంకన్న ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా బొబ్బర్లంక నుంచి వాడపల్లి వరకు ఇరిగేషన్ స్థలాల్లో నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించాలని డిమాండ్ చేశారు. అధికారులు అక్కడికి చేరుకుని చట్టపరంగా తగు చర్యలు తీసుకుంటామని సర్ది చెప్పడంతో అక్కడ నుండి వెళ్లారు.

# బాణాసంచా దుకాణదారులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** బాణాసంచా యజమానులు ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని పెద్దాపురం తహసిల్దార్ వెంకటలక్ష్మి,ఎస్సై మౌనిక లు పేర్కొన్నారు. పెద్దాపురం మండలం దివిలి, చంద్రమాపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేయనున్న తాత్కాలిక బాణాసంచా షాపులను గురువారం వారు పరిశీలించారు. తాత్కాలిక షాపులు వద్ద ప్రభుత్వ నిబంధన మేరకు అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. పార్కింగ్ కూడా ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి షాపు వద్ద జనం గుమి కూడకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు.

## సురక్ష యాప్‌తో మద్యం వివరాలు తెలుసుకోవచ్చు



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** సురక్ష యాప్ ద్వారా మద్యానికి సంబంధిం చిన వివరాలు తెలుసుకోవచ్చని రంపచోడవరం ఎక్సైజ్ సీఐ శ్రీధర్ గురువారం తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు మేరకు రంపచోడవరం ప్రోహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మద్యం దుకాణాలలో ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ సురక్ష యాప్‌ను ఇనాస్టాల్ చేసి, ప్రభుత్వ నిబంధనలు ప్రకారం మద్యం విక్రయాలు జరపడం జరుగుతుందని తెలిపారు. ఈ యాప్‌ను ఉపయోగించి ప్రతి వినియోగదారుడు వారు కొనుగోలు చేసిన మద్యం ఆ షాపునకు సరఫరా చేసినదా, కాదా అని, అలాగే మద్యం ఏ డిపో ద్వారా సరఫరా చేసారు, మద్యం సీసా యొక్క ధర ఎంత అనేది వారి మొబైల్ ఫోన్‌లో తెలుసుకొనే సదుపాయం ఉంటుందని తెలిపారు. గతంలో ఎప్పుడు ఇటువంటి సదుపాయం లేదని, అలాగే మద్యం సీసా స్కాన్ చేసిన తర్వాత మాత్రమే వినియో గదారుడికి చేరుతుందన్నారు. కాబట్టి ఎటువంటి ఉల్లంఘనలు జరగడానికి తావు లేదన్నారు. సురక్ష యాప్ అనేది గూగుల్ ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉన్నందున ప్రతి వినియోగదారుడు యాప్‌ను డౌన్లోడ్ చేసుకొని వారు కొనుగోలు చేసే మద్యం నాణ్యత పరిశీలించి కొనవచ్చునని, యాప్‌కు సంబంధించిన లింక్ ద్వారా ప్లేస్టోర్‌లో ఉచితంగా డౌన్లోడ్ చేసుకోవచ్చునని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ పేర్కొన్నారు.

## ప్రొఫెసర్ డా.పాలేపు నారాయణరావుకు డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉత్తమ బోధకుడు పురస్కారం - 2025



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** గండేపల్లి మండలం సూరం పాలెం ఆదిత్య విశ్వవిద్యా లయంలోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్న డా.పాలేపు నారాయణరావు ప్రతిష్టాత్మకమైన సొసైటీ ఫర్ లెర్నింగ్ టెక్నాలజీ (సోనెట్) వారి ఇంటర్నేషనల్ డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉత్తమ బోధకుల పురస్కారం – 2025 ను అందుకున్నారని డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా.మేడపాటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ పురస్కారం సొసైటీ ఫర్ లెర్నింగ్ టెక్నాలజీ (సొలెట్) ఆధ్వర్యంలో, అక్టోబర్ 12, 2025న విజయ వాడలో జరిగిన కార్యక్రమంలో ప్రదానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోలెట్ సీఈఓ డా. ప్రసాద్ , ఏ.ఐ. సిటీ.ఈ (భారత ప్రభుత్వం విద్యా మంత్రిత్వ శాఖ) చీఫ్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ మరియు అనువాదినీ ꠸ా× (విద్యామంత్రిత్వ శాఖ) సీఈఓ డా.బుద్ధ చంద్రశేఖర్‌ల చేతుల మీదుగా డా. నారాయణ రావు ఈ పురస్కారం అందుకున్నారు. డా. నారాయణరావు వారి విద్యా నిష్ఠ, పఠన విద్య నూతన ఆవిష్కరణలు, మరియు విద్యారంగంలో చేసిన విశేష సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఇటీవల, ఆయన నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, మిజోరంలో ఇన్‌స్టిట్యూషనల్ పోస్ట్‌డాక్టోరల్ ఫెలోషిప్ పూర్తి చేయడం జరిగింది. అవార్డు గ్రహీత డా. పాలేపు నారాయణరావుకు ప్రో.ఛాన్సలర్ డా. ఎన్.సతీష్‌రెడ్డి, ప్రొ వైస్ ఛాన్సలర్ డా. రమేష్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగాధిపతి డా. ఆర్. వి. వి. కృష్ణ, అధ్యాపకులు మరియు ఇతర సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

# వైద్యుల్లో జవాబుదారితనం పెరగాలి

– కలెక్టర్ కీర్తి చేకూరి



రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా వైద్యాధికారులు పరస్పర సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. గురువారం ఉదయం రాజమహేంద్రవరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ అధికారులతో సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, మౌలిక వసతులు, వైద్య పరికరాల స్థితి, సిబ్బంది భర్తీ, నిర్మాణ పనుల పురోగతి తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ ఆసుపత్రి పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ, తాగునీటి సదుపాయాలు, రోగుల కోసం వేచిచోట్ల సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లపై కూడా దృష్టి సారించాలన్నారు.."ప్రజల ఆరోగ్యమే పరమావధిగా వైద్య సేవలు అందించే క్రమంలో ప్రతి వైద్యుడు ప్రజల కోసం పనిచేస్తున్నా మనే భావనతో బాధ్యతగా విధులను నిర్వహించాలన్నారు. జిజిహెచ్‌లో క్యాన్సర్ అనుబంధ వైద్య సేవలు విభాగంలో అంకాలజీ విభాగం ద్వారా రోగులకు సమగ్ర వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ఈ విభాగంలో ప్రత్యేక స్పెషలిస్ట్ వైద్యులు రోగులకు క్యాన్సర్ నిర్ధారణ, చికిత్స, కౌన్సెలింగ్ మరియు ఫాలో-అప్ సేవలు అందిస్తున్నారు. ప్రజలకు ఈ సేవల గురించి అవగాహన కల్పించడం, అవసరమైన వ్యక్తులు సత్వరమే ఈ సౌకర్యాన్ని పొందేలా చేయడం ముఖ్యమని కలెక్టర్ సూచించారు. రాజమహేంద్రవరం జిజిహెచ్‌లో మొత్తం 484 పోస్టులు మంజూరై, 326 పోస్టులు భర్తీ కాగా, 158 పోస్టులు ఖాళీగా ఉన్నాయని అధికారులు తెలిపారు. ఖాళీగా ఉన్న పారామెడికల్ సిబ్బంది, టెక్నీషియన్ పోస్టులను నవంబర్ మొదటి వారంలో నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో ఇప్పటికే పూర్తయిన ఎంసిహెచ్, కంటి, మైక్రో బయాలజీ విభాగాల భవన విస్తరణలలో నాణ్యమైన సేవలు అందించాలన్నారు. 50 పడకలతో నిర్మాణంలో ఉన్న క్రిటికల్ కేర్ బ్లాక్ పనులు 75 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులు అక్టోబర్ చివరి నాటికి పూర్తి చేసి భవనాన్ని అందుబాటులోకి తీసుకుని రావాలని, సమాంతరంగా అవసరమైన వైద్య పరికరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మార్చురీ విభాగంలో ప్రస్తుతం ఫ్రీజర్లు లేని కారణంగా ఇబ్బందులు ఎదురవుతు న్నందున తక్షణ చర్యలు తీసుకోవాలని, మార్చురీ సమీపంలో టాయిలెట్లు కూడా నిర్మించాలని కలెక్టర్ సూచించారు. పీడియాట్రిక్స్ విభాగంలోని ఎస్.ఎన్.సీ.యూలో ఇద్దరు మెడికల్ ఆఫీసర్లను నియమించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలు, ఇతర అనుబంధ కార్యకలాపాలు పై రాష్ట్ర ప్రభుత్వం ఐ.వి.ఆర్.ఎస్ (%×ఎ=ా%) ద్వారా ప్రజల అభిప్రాయాలను సేకరిస్తున్న నేపథ్యంలో, అందిన సూచనల ఆధారంగా సేవల నాణ్యతను మరింత మెరుగుపరచేందుకు వైద్యాధికారులు కృషి చేయాలని ఆమె స్పష్టం చేశారు.

## పేదల తరుపున పోరాడే పార్టీ భారత్ కమ్యూనిస్టు పార్టీ

– ప్రభుత్వంతో మాట్లాడి స్థలాలు మంజూరు చేయించండి

– సిపిఐ నాయకులు సాకా రామకృష్ణ



పిఠాపురం, మేజర్ న్యూస్ : పేదల కోసం వారి హక్కుల కోసం పోరాడే పార్టీ భారత్ కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ నాయకులు సాకా రామకృష్ణ అన్నారు. ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వంలో సేకరించిన స్థలాలు బాధితులకు అందించాలంటూ పాడా కార్యాలయం వద్ద చేపట్టిన కార్యక్రమాన్ని అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. చేతనైతే ప్రభుత్వంతో మాట్లాడి స్థలాలు ఇప్పించాలని లేదా పోరాటాలు చేసే తమకు సహకరించాలని అన్నారు. గతంలో టిట్కో గృహాలలో జరిగినట్టుగా బాధితులకు అన్యాయం జరగకూడదని తాము పోరాటం చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా, రాష్ట్ర కార్యవర్గంతో మాట్లాడి పాకలు వేసే కార్యక్రమం చేపడతామని తెలిపారు.

## ఉపాధ్యాయ వృత్తి బాధ్యతాయుతమైనది

– ఎమ్మెల్యే సత్య ప్రభ



ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, బాధ్య తాయుతమైనదని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ అన్నారు. గురువారం ఏలే శ్వరం స్థానిక యన్ కన్వెన్షన్ హాల్ నందు నూతనంగా ప్రత్తిపాడు నియోజకవర్గ వ్యాప్తంగా పోస్టింగులు పొందిన 79 మంది నూతన ఉపాధ్యాయులను ఎమ్మెల్యే సత్యప్రభ చేతుల మీదగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్య ఉపాధి కల్పనలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది అన్నారు. నూతన ఉపాధ్యాయులు భావి భారత పౌరులను తీర్చిదిద్దడంలో ప్రత్యేక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలోని ప్రత్తిపాడు ఏలేశ్వరం శంఖవరం రౌతులపూడి మండలాల్లో గల పలు పాఠశాలల్లో మొదటి విడత ఉపాధ్యాయులు నియామకం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మేడిశెట్టి సూర్యకిరణ్ బాబీ, జ్యోతుల పెదబాబు, కొమ్ముల కన్నబాబు, బొదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి, పెంటకోట మోహన్ చిక్కాల లక్ష్మణరావు, బద్ది రామారావు, ఇతంశెట్టి భాస్కర్ బాబు, రుచి రమేష్, గొంతెన సురేష్,వాగు రాజేష్, బస్సా ప్రసాద్, మైరాల కనకారావు, బుద్ద సూర్యప్రకాష్ రావు, పెంటకోట శ్రీధర్, నూకతాటి ఈశ్వరుడు, ఎండగుడి నాగబాబు, కోనాల వెంకటరమణ, రాయుడు చిన్న, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రవాణా, లాజిస్టిక్ రంగానికి సూపర్ గిఫ్ట్ ఇచ్చిన కూటమి ప్రభుత్వం

– జ్యోతుల నవీన్



జగ్గంపేట, మేజర్ న్యూస్ : రవాణా లాజిస్టిక్ రంగానికి కూటమి ప్రభుత్వం సూపర్ గిఫ్ట్ ఇచ్చిందని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ అన్నారు. గురువారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో రవాణా శాఖ నిర్వహించిన సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్ మోటార్ సైకిల్, ఆటోలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరై ర్యాలీని ప్రారంభించారు. అనంతరం కాకినాడ అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కాశీ విశ్వేశ్వర రావు అధ్యక్షతన జరిగిన సభలో నవీన్ ప్రసంగిస్తూ ఈరోజు దేశ ప్రజలందరికీ ఉపయోగపడేలా తీసుకొచ్చిన జీఎస్టీ 2.0 వల్ల ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందని దీనిపై అందరూ ప్రచారం నిర్వహించాలని అన్నారు. రవాణా, లాజిస్టిక్ రంగానికి కూటమి ప్రభుత్వం సూపర్ గిఫ్ట్ ఇచ్చిందని వాహనాల కొనుగోలు, నిర్వహణ ఖర్చు తగ్గిందని, సులభమైన పన్ను వేగవంతమైన రవాణాకు ఈ జీఎస్టీ 2.0 ఉపయోగపడుతుందని దీనివల్ల శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థ ఏర్పడుతుందని అన్నారు. అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ కాశీ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ సరుకు రవాణాకు గతంలో 28% జీఎస్టీ ఉంటే ఇప్పుడు 18 శాతానికి తగ్గించారని, బస్సులు మినీ బస్సులు గతంలో 28% ఉంటే ఇప్పుడు 18 శాతానికి తగ్గించారని రైలు మల్టీ మోడల్ రవాణాకు గతంలో 12 శాతం జీఎస్టీ ఉంటే ఇప్పుడు ఐదు శాతానికి తగ్గించారని ట్రాక్టర్లు గతంలో 12 శాతం ఉంటే ఇప్పుడు ఐదు శాతానికి తగ్గించాలని వాహనాలు విడిభాగాలు,ఇతర వ్యాపార కొనుగోలు పై జిఎస్టి తగ్గించడం జరిగిందని దీనివల్ల సరళమైన పన్ను విధానంతో తక్కువ ఖర్చుతో పూర్తి సామర్థ్యంతో సేవలందించే అవకాశాలు అందరికీ కల్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, టిడిపి నాయకులు ఎస్వీఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, ఎంపీపీ తోట రవి, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, మారిశెట్టి రాధా, పాలకుర్తి సురేష్, రేఖ బుల్లి రాజు, బోండా రాజేష్ పీలా మహేష్, వాణిజ్య పన్నుల శాఖ అధికారులు దుర్గారావు, రాజా, జగ్గంపేట లోగల ఐదు ఆటో యూనియన్ అధ్యక్షులు గుంపాన దొరబాబు, వట్టిపల్లి దుర్గాప్రసాద్, రాయుడు వెంకటరమణ, కేదాసు రాజు, మంజేటి సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు చీకట్ల నాగరాజు, బి సూరిబాబు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సాహిత్య సదస్సులో మన తెలుగు రచయిత

– రాష్ట్రం తరపున ఎంపికై ప్రసంగించిన రచయిత చిందాడ చిన్నోడు



**పిఠాపురం, మేజర్‌న్యూస్:** మధురై కామరాజ్ విశ్వవిద్యాలయం, తెలుగు శాఖ ఆధ్వర్యంలో మధురై, తమిళనాడులో "విశ్వర్శి వాసిలి వ్యాయం – దృక్పథాల ఆవిష్కరణ" అంతర్జాతీయ సాహితీ సదస్సు నిర్వహించారు. అంతర్జాతీయంగా వివిధ దేశాల నుంచి, వివిధ రాష్ట్రాల నుంచి సాహిత్య వేత్తలు, రచయితలు పాల్గొని " విశ్వర్శి వాసిలి వ్యాయం ు దృక్పథాల ఆవిష్కరణ" అన్న అంశం పై పరిశోధన, పరిశీలన చేసి, పత్ర సమర్పణ చేసి ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ నుండి రచయిత చిందాడ చిన్నోడు పాల్గొని విశ్వర్శి వాసిలి రాసిన 50 గ్రంథాలపై, లోతైన తెలుగు సాహిత్య అంశాలపై ప్రసంగించి, విశ్వ వేదికపై పత్ర సమర్పకులు, పరిశోధకులు, కవులు, రచయితలు చేత ప్రశంసలు అందుకున్నారు. ప్రస్తుతం చిన్నోడు పిఠాపురం మండలం, మల్లాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. విశ్వకవిగా పేరు గాంచిన డా. విశ్వర్శి వాసిలి వసంత్ కుమార్ మధురై యూనివర్సిటీ తెలుగు శాఖ అధ్యక్షులు మరియు సదస్సు సంచాలకులు డా. జొన్నలగడ్డ వెంకటరమణ,మద్రాస్ విశ్వ విద్యాలయం తెలుగు శాఖాధిపతి విస్తాలి శంకర రావు తదితరులు చిన్నోడు మాస్టారుని అభినందించారు.

## కుమ్మరి సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ ఈశ్వర్ కోనసీమ పర్యటన



అమలాపురం, మేజర్ న్యూస్ : శాలివాహన కుమ్మరి సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ పేరేపి ఈశ్వర్ కోనసీమ పర్యటనలో అమలాపురంలో స్థానిక కుమ్మరి వృత్తిదారులతో గురువారం సమావేశమై వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అమలాపురం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి ఆలయ కమిటీ ఛైర్ పర్సన్‌గా నియమితులైన పేరూరి విజయలక్ష్మిని శాలు వాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం ఆయన మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం బిసిల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ముఖ్యంగా మట్టి ధరల సమస్యకు పరిష్కారం కనుగొంటామని ఆయన పేర్కొన్నారు. కుమ్మర్లకు గుర్తింపు కార్డులు అందజేస్తామని,ఆర్థికసామాజిక వెనుకబాటు తొలగించే పథకాలు అమలు చేస్తామని అన్నారు. విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ రావడంతో ఐటీ హబ్‌గా మారనుందని పేర్కొన్నారు. కార్యక్రమంలోఅమలాపురం సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ పేరూరి విజయలక్ష్మి, కుమ్మరి సంఘం కోనసీమ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మం, కొటిపల్లి సత్యనారాయణ, ఆదుర్తి నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

### కొత్తపల్లి రోడ్డు విస్తరణకు జెసిబితో ఆక్రమణలు తొలగింపు



పెరవలి, మేజర్ న్యూస్ : పెరవలి నుండి కొత్తపల్లి అగ్రహారం మీదుగా కాపవరం గ్రామానికి వెళ్లే రహదారి విస్తరణ పనులు నిమిత్తం ఆక్రమణల తొలగింపు తొలగింపు పనులు అక్టోబర్ 16వ తేదీ గురువారం ప్రారంభమయ్యాయి. నాబార్డు నిధులు 1 కోటి 72 లక్షల నిధులతో 18 అడుగుల వెడల్పు సిసి రోడ్డు నిర్మాణం జరుగుతుందని కొత్తపల్లి గ్రామ టిడిపి నాయకులు నిడదవోలు నియోజకవర్గ ఐటిడీపీ అధ్యక్షులు అబ్బిశెట్టి సత్తిరాజు, మండల తెలుగు యువత అధ్యక్షులు బం దారు సత్యంలు మేజర్ న్యూస్‌కు తెలియజేశారు. ఈ రోడ్డు నిర్మాణ పనులకు ఈనెల 18వ తేదీ రాష్ట్ర పర్యాటక సినిమాటో గ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ మరియు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బురుగుపల్లి శేషారావు ల చేతుల మీదుగా శంకుస్థాపన చేసి పనులు ప్రారంభిస్తామని వారు తెలియజేశారు. 18 అడుగుల వెడల్పు సిసి రోడ్డు ఇరువైపులా 4 అడుగుల చొప్పున రోడ్డు మార్జిన్ తో కలిపి మొత్తం 26 అడుగులు వెడల్పు రోడ్డు తయారవుతుందని వారు అన్నారు.